**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 08 జూన్, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం :** **రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం రైతులకు చెల్లించాల్సిన రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, నష్టపరిహారం బకాయి రూ.594.47 కోట్లు మరియు 4-5 విడతల రుణమాఫీ రూ.1050 కోట్లు కలిపి మొత్తం రూ.1644.47 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ...**

అనంతపురం జిల్లా అతి తక్కువ వర్షపాతంతో నిత్యం కరువుల్ని ఎదుర్కొంటూ రాష్ట్రంలో అత్యంత వెనకబడిన జిల్లాగా ఉన్నది. నీటి వనరులు లేక మొత్తం భూమిలో 7% భూమి మాత్రమే సాగవుతున్నది. జిల్లాలో అత్యధిక భూమిలో పంటలు పండడం లేదు. పండిన కొద్దిపాటి పంటకు కూడా గిట్టుబాటు ధరలు దక్కడంలేదు. పెట్టిన పెట్టుబడి కూడా దక్కక రైతులు నష్టపోతున్నారు. సాగుకోసం అధిక వడ్డీకి ప్రయివేటు అప్పులు తెచ్చి అప్పులపాలైన రైతులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో నెలకొన్న కరువు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయంగా ఎకరాకు రూ. 10 వేలు ఉచితంగా అందించాలని రైతులు కోరుతున్నారు. ఈ జిల్లా రైతులు ఉపాధికోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు పోవడం నిత్య కృత్యమైంది. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు ఇస్తామన్న నిధులను కూడా ఈ ఏడాది విడుదల చేయలేదు. జిల్లా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, అకాల వర్షాల నష్టపరిహారం, ఇన్సూరెన్సు బకాయి మొదలగు రూ.594.47 కోట్ల రూపాయలు బకాయిలున్నాయి. ఒకవైపు నిత్యం కరువులు, ఆత్మహత్యలతో అల్లాడుతున్న జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రకటించిన సహాయం కూడా కాలయాపన చేయడం సరైనది కాదు. దేశంలోనే అత్యంత కరువు జిల్లాల్లో ఒకటిగా వున్న అనంతపురం జిల్లాలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రిత్యా ఆ జిల్లా రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నది. దానికై ఈ దిగువ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

**(1)** 4-5 విడతల రుణమాఫీ వడ్డీతో కలిపి ఒకేసారి అమలు చేయాలి. దీనివలన ప్రతి రైతు కుటుంబానికి సుమారు రూ. 75 వేలు వెసులుబాటు కలుగుతుంది.

**(2)** రూ.3 లక్షల వరకు తాకట్టు లేని రుణాలను బ్యాంకులనుండి ఇప్పించాలి.

**(3)** 5 ఎకరాలలోపు వున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు పంట పెట్టుబడి ఉచిత సహాయం అందించాలి.

**(4)** వేరుశనగ పంటకు క్వింటాకు రూ.5,500లు మద్దతు ధరను ముందస్తుగా ప్రకటించాలి.

**(5)** ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం, ఇంట్లో ఒకరికి ఉద్యోగం, రైతు భార్యకు వితంతు పెన్షన్ ఇవ్వాలి.

**(6)** రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం రైతులకు చెల్లించాల్సిన రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, నష్టపరిహారం బకాయి రూ.594.47 కోట్లు మరియు 4-5 విడతల రుణమాఫీ రూ.1050 కోట్లు కలిపి మొత్తం రూ.1644.47 కోట్లు వెంటనే విడుదల చేయాలి.

పై డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి